క్లుప్తంగా

తహసీల్దార్‌కు సన్మానం

శంకరపట్నం: డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన తహసీల్దార్ శ్రీనివాస్‌రావును సోమవారం టీటీడీపీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఆరీఫ్ సన్మానించారు. అంతకుముందు మాల మహానాడు మండల అధ్యక్షుడు కిష్టస్వామి సన్మానించారు. మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బాబు, రవి, చందు, బుచ్చయ్య పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

వీణవంక: మండలంలోని బేతిగల్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సర్పంచ్ మోరె సారయ్య, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కల రవీందర్‌రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు చేపట్టాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామడుగు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు మంగళవారం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, ఏల్లయ్య, మల్లేశం, భరత్‌చారి, శ్రీనివాసాచారి పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలని..



వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లిలో త్రీపేజ్ కరెంట్ సమస్య ఉందని, నిత్యం ఇబ్బందిపడుతున్నామని సమస్యను పరిష్కరించాలని మంగళవారం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు విద్యుత్‌శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. విద్యుత్ లైన్లు సరిగా లేకపోవడంతో పవర్‌లూమ్స్ నడిపించుకోలేకపోతున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన యువకులు, విద్యార్థులు



గన్నేరువరం: హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ విద్యార్థి కదనభేరి సభకు మంగళవారం మండలం నుంచి యువకులు, విద్యార్థులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలు ధ్యేయంగా ఏర్పడిన తెలంగాణలో అరకొర వసతులు మధ్య ప్రభుత్వ కాలేజీలు, పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తరలిన వారిలో కూన మహేష్, అంజీ, మఠం రాజు, సిరిగిరి భాస్కర్, దేశరాజ్ అనిల్, బత్తిని ప్రసాద్, కురపటి అంజీ, పత్రి శ్రీను ఉన్నారు.

రోడ్లు ధ్వంసం చేస్తే కేసులు

గంగాధర: కేజీవీల్స్‌తో రోడ్లు ధ్వంసం చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై అభిలాశ్ హెచ్చరించారు. ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు జాగ్రత్తలు పాటించకుండా కేజీవీల్స్‌తో తారురోడ్లపై వాహనాలను నడిపిస్తే చర్యలు తప్పవని సూచించారు.

రామడుగు: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని రామడుగు ఎస్సై తోట తిరుపతి హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడారు. పోలీసులకు ప్రతీ ఒక్కరు సహకరించాలని, సమస్యలుంటే నేరుగా స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపొద్దని, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడేవారిపై చర్యలు తప్పవన్నారు. కోరారు.

తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు

మానకొండూర్: సోషల్ మీడియాలో బీజేపీ మానకొండూర్ అభ్యర్థిని అంటూ చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మంగళవారం వీడియో సందేశం విడుదల చేశారు. ఎదుగుదలను కొందరు ఓర్వలేకపోతున్నారని, సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. దుష్ప్రచారాలను బీఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు తిప్పికొట్టాలని కోరారు. సీఎం కేసీఆర్ ఆదేసిస్తే మానకొండూర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తా, లేదంటే బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతానని తెలిపారు.

వృథాగా పోతున్న నీరు

- గువ్వలకుంట చెరువు మత్తడికి గండ్లు
- తూము గేటు ఏర్పాటులో నిర్లక్ష్యం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



నిండుగా గువ్వలకుంట చెరువు

చొప్పదండి: సాగునీటిశాఖ అధికారుల నిర్లక్ష్యంతో మండలంలోని రుక్మాపూర్ శివారు గువ్వలకుంట చెరువులోని నీరు వృథాగా పోతోంది. ఇటీవల భారీ వర్షాలకు చెరువులోకి పుష్కలంగా నీరు చేరినప్పటికీ మత్తడి గండ్లను పూడ్చకపోవడంతో నీరు వృథా అవుతోంది. నిబంధనల మేరకు మత్తడిని నిర్మించి చెరువులోకి అదనంగా వచ్చిన నీటిని మత్తడి ద్వారా పంపించాల్సి ఉంటుంది. కానీ మత్తడిని గుర్తు తెలియని వ్యక్తులు పలు చోట్ల ధ్వంసం చేశారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. చెరువు నీటితో నిండుగా ఉంటే పొలాలు మునుగుతాయనే దురుద్దేశంతోనే కొందరు మత్తడికి పలు చోట్ల గండ్లు పెట్టినట్టు రైతులు అనుమానిస్తున్నారు. మత్తడి గండ్లు పూడ్చాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని స్థానిక రైతులు వాపోతున్నారు.

తూము గేటు ఏర్పాటు చేయాలి

గువ్వలకుంట చెరువు కట్టకు తూము ఏర్పాటు చేసినా దశాబ్దాలుగా తూము గేటు ఏర్పాటు



గండ్లుపడి వృథాగా పోతున్న నీరు

చేయడం లేదు. బ్యాక్ వాటర్ మూలంగా ఇబ్బందులు ఏర్పడినప్పుడు తూమును ఉపయోగించుకునే అవకాశం కోల్పోతున్నామని పలువురు రైతులు వాపోతున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో నీటి ఫ్లో ఎక్కువగా ఉంటే తూమును ఉపయోగించుకోవడం ఆనవాయితీ, కనీసం గేటు ఏర్పాటు చేయడంలోనూ నిర్లక్ష్యం తగదని విమర్శిస్తున్నారు. మిషన్ కాకతీయ, జలయజ్ఞం వంటి కార్యక్రమాల ద్వారా చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించినా ప్రయోజనం చేకూరలేదని పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తూముకు గేటు ఏర్పాటు చేయాలని, మత్తడి గండ్లను పూడ్చాలని రైతులు కోరుతున్నారు.

కొట్టుకుపోయిన చెక్‌డ్యామ్ పరిశీలన

జమ్మికుంట: మండలంలోని విలాసాగర్ గ్రామం వద్ద మానేరు వాగుపై నిర్మించిన చెక్‌డ్యామ్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకుపోయింది. మంగళవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో కేడీసీసీ వైస్ చైర్మన్ రమేష్, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాం శ్యామ్, మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 27 వ వార్డుకు చెందిన పట్టణ రజక సంఘం కార్యదర్శి ముప్పు రాయబోస్ కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కౌశిక్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భాస్కర్, వార్డు అధ్యక్షుడు వీరస్వామి, సీనియర్ నాయకులు మహేందర్, జాన్, రమేశ్, ఆత్మారావు, సుదర్శన్, హరిహసన్, రమేశ్, ప్రవీణ్, పాషా, దిలీప్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని పాతర్లపల్లిలో వరదలతో దెబ్బతిన్న లో లెవల్ బ్రిడ్జి, రోడ్లను పాడికౌశిక్‌రెడ్డి పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతులు చేయాలని సర్పంచ్ రాం మల్లయ్యకు సూచించారు. బుధవారం మంత్రి గంగుల, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, జిల్లా స్థాయి అధికారులతో వర్షాలతో దెబ్బతిన్న పంటల నష్టంపై రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎంపీటీసీ సంజీవరెడ్డి, నాయకులు రఫీఖాన్, దిలీప్‌రెడ్డి, రాజు, సదానందం పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: అకాల వర్షాలతో దెబ్బతిన్న చెరువుల పునరుద్ధరణ పనులు త్వరగా చేపడతామని కౌశిక్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెల్పూర్ గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పెద్ద చెరువు మత్తడిని పరిశీలించి స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించారు. వెంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, జెడ్పీటీసీ, నాయకులు సురేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



జమ్మికుంట: చెక్‌డ్యామ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

వీణవంక: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు కావడంలేదని, రీయింబర్స్‌మెంట్‌తో పాటు పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగరపు రజినీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగం–సంక్షేమ హాస్టళ్ల సమస్యల పరిష్కారానికి ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి చైతన్య మహాపాదయాత్రలో భాగంగా మంగళవారం వీణవంక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని, గురుకులాలు అద్దె భవనాల్లో అరకొర వసతుల మధ్య కొనసాగుతున్నాయని ఆరోపించారు. పాదయాత్ర ఆగస్టు 7వరకు సాగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పూజ, కాంపెల్లి అరవింద్, గజ్జెల శ్రీకాంత్, మనోజ్, శ్రీజ, రోహిత్, వినయ్, వినీషా, రత్నం, సురేశ్ తదితరులు ఉన్నారు.

పోటీ పరీక్షల్లో రాణించిన విద్యార్థులు



గంగాధర: మండలంలోని గర్శకుర్తి గ్రామానికి చెందిన సరస్వతి విద్యాలయం విద్యార్థులు ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ ముంబాయి వారు నిర్వహించిన పోటీ పరీక్షల్లో రాణించి మెడల్స్, సర్టిఫికెట్లు సాధించారని కరస్పాండెంట్ రాజశేఖర్ తెలిపారు. గణితం, సైన్స్, జీకే విభాగాల్లో 40 మంది విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలతో పాటు ఎక్సెలెన్స్ అవార్డులు సాధించారు. పాఠశాలకు చెందిన మిట్టపల్లి సందీప్‌కృష్ణ, శ్రీపతిచైత్రశ్రీ, చిప్ప సాహితి, గాలిపల్లి తన్వీ శ్రీ స్టేట్ టాపర్లుగా నిలవడంతోపాటు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

పట్టణ పరిశుభ్రతకు సహకరించాలి



జమ్మికుంట: మాట్లాడుతున్న రాజేశ్వర్‌రావు



హుజూరాబాద్: అవగాహన కల్పిస్తున్న రాధిక



చొప్పదండి: డ్రై డేలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ

జమ్మికుంట: ప్లాస్టిక్,, చెత్తాచెదారం డ్రైనేజీ, రోడ్లపై వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు హెచ్చరించారు. పట్టణంలో మెయిన్‌రోడ్డు, బస్టాండ్ ఇరుపక్కల వాణిజ్య, వ్యాపార సముదాయాలను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. వ్యాపారులు పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని, తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలన్నారు. వెంట మున్సిపల్ సిబ్బంది, నాయకులు మద్ది సంపత్, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం డ్రై డే నిర్వహించారు.ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని సూచించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. శిథిలావస్థలోని ఇళ్లల్లో ఉంటున్న వారు ఇళ్లు ఖాళీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మారపెల్లి సుశీల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ యం. కిషన్ రావు,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పదండి: ప్రతీ వారం పట్టణ ప్రజలు డ్రై డేను పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ కోరారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్‌తో కలిసి ఇళ్ల పరిసరాల్లోని నీటి నిల్వలను తొలగించారు. ఖాళీ స్థలంలోని మొక్కలను ప్లాట్ల యజమానులు తొలగించుకోవాలని, నీరు నిల్వకుండా చూసుకోవాలని, లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్‌లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

హుజూరాబాద్: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం హర్షనీయమని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయ ఆవరణలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఏళ్లుగా ఎదురుచూస్తున్న కార్మికుల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారని, డిపోలోని 277 మంది కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులయ్యారని అన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యమ సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉంటామని ఉద్యోగులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధిక, డీఎం అర్పిత, ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

జమ్మికుంట: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న వంశీ, రెండో సంవత్సరం చదువుతున్న అభిలాష్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కుమారస్వామి మంగళవారం తెలిపారు. జిల్లాస్థాయిలో అండర్–16 విభాగంలో వంశీ 100మీటర్ల పరుగు పందెంలోబంగారు పతకం, 400 మీటర్లలో వెండి పతకం సాధించాడు. అండర్–18 విభాగంలో అభిలాష్ జావెలిన్ త్రోలో వెండి పతకం సాధించాడు. 7న హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఈ విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ సుమన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజేందర్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే రాకముందే శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ సుష్మితారెడ్డి

తిమ్మాపూర్: మండలంలోని మొగిలిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా సంఘం భవనానికి అధికారులు మంగళవారం భూమిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. సర్పంచ్ మోరపల్లి సుష్మితకు సమాచారం ఇవ్వలేదు. దీంతో గ్రామంలో అభివృద్ధి పనులకు ఆహ్వానించకుండా అవమానించారని కొందరు గ్రామస్తులు నిరసన తెలిపారు. అనంతరం సర్పంచ్ గ్రామస్తులు, పలువురు వార్డు సభ్యులతో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. తనను ఆహ్వానించకుండా అభివృద్ధి పనులు ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. అధికారులు, బీఆర్‌ఎస్ నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈవిషయంపై ఎమ్మెల్యే సర్పంచ్ భర్తతో మాట్లాడినట్టు సమాచారం.

గ్రంథాలయంలో వసతులు కల్పిస్తాం

మానకొండూర్: మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో నూజివీడు సీడ్స్ సౌజన్యంతో సర్పంచ్ దేవ సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గ్రామ గ్రంథాలయ భవనాన్నీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్‌గౌడ్ మంగళవారం సందర్శించారు. భవనాన్నీ పబ్లిక్ రీడింగ్ రూంగా మార్చుతామని, ఫర్నిచర్, బుక్స్, డైలీ పేపర్, విద్యార్థులకు కాంపిటేటివ్ బుక్స్, అన్నిరకాల సదుపాయాలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అనంతరం అనిల్‌గౌడ్‌ను సర్పంచ్ శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ నేతి రవి కుమార్, కోల నాగరాజు, ఆకుల బాపురావు, పొంద్రాల కనుక రాజేశం, మద్ది నాగరాజు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.



అనిల్‌గౌడ్‌ను సన్మానిస్తున్న సర్పంచ్ సతీశ్‌రెడ్డి

కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి

ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజలు సంతోషంగా ఉన్నారని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని మొగిలిపాలెం, నేదునూరు గ్రామాల్లో వివిధ పనులకు మంగళవారం శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. నేదునూరులో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరించారు. అనంతరం గోసంగి కులస్తులతో పాటు పలువురికి ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. ఎమ్మెల్యేగా మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, గత కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఏం చేశాయని ప్రశ్నించారు. సొంత భూమి ఉన్నవారికి సెప్టెంబర్‌లో ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.3 లక్షలు ఇస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసిస్తూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. అంబేద్కర్ అందరివాడు అన్నారు. సర్పంచ్ శంకర్ పేదలందరికి పట్టాలందేలా తనతో పనిచేయించుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి శంకర్, ఎంపీటీసీ కనకం కొమురయ్య, నాయకులు ఇనుకొండ జితేందర్‌రెడ్డి, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, ల్యాగల వీరారెడ్డి, బోయిని కొమురయ్య, మేడి అంజయ్య, వెంకటేశ్వరరావు, అంజయ్య, ఉమారాణి తహసీల్దార్ కనకయ్య ఎంపీడీవో రవీందర్ రెడ్డి, అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

హరితహారానికి మొక్కలు సిద్ధం



కొక్కెరకుంటలో గుంతలు తీస్తున్న కూలీలు

- గుంతలు తీయిస్తున్న అధికారులు
- వర్షాలు పడుతుండడంతో నాటేందుకు ఏర్పాట్లు
- నర్సరీల్లో రెండు లక్షల నలభై వేల మొక్కలు పెంపకం

రామడుగు: రాష్ట్ర ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్యంగా మొక్కలు నాటేందుకు గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు పెంచుతోంది. హరితహారంలో భాగంగా ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేశారు. వర్షాలు కురుస్తుండడంతో నర్సరీల్లోని దాదాపు రెండు లక్షల నలభై వేల మొక్కలను నాటేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

అధికారుల సన్నాహాలు

మండలంలోని 23 గ్రామాల్లోని నర్సరీల్లో అధికారులు ప్రత్యేకంగా హరితహారం కోసం మొక్కలను సిద్ధం చేశారు. గుర్తించిన ప్రదేశాల్లో మొక్కలు నాటేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మొక్కలు నాటేందుకు అధికారులు గుంతలు తీసే పనులు వేగవంతం చేశారు. వర్షాలు కురుస్తుడడంతో ఉపాధి హామీ కూలీలతో గుర్తించిన స్థలాల్లో గుంతలు తీయిస్తున్నారు. ఏ గ్రామాల్లో ఎన్ని మొక్కలు నాటాలి అనేదానిపై అధికారులు అంచనాలు తయారు చేసుకున్నారు. ఇప్పటివరకు లక్షాపదిహేను వేల మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తించారు. మిగతా మొక్కలను నాటేందుకు పూర్తి నివేదికలు తయారుచేస్తున్నారు.

గుంతలు తీయిస్తున్నాం

మండలంలోని తొమ్మిదో విడత హరితహారం కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. రెండు లక్షల నలభై వేల మొక్కలను గ్రామ నర్సరీల్లో పెంచాం. మొక్కలు నాటేందుకు గ్రామాల్లో స్థలాలను గుర్తించారు. గుంతలు తీసే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఉన్నతాధికారుల ఆదేశాలు రాగానే మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభిస్తాం.

– భాస్కర్‌రావు, ఎంపీడీవో, రామడుగు



మానకొండూర్‌లో కేక్ కట్ చేస్తున్న జీవీ రామకృష్ణారావు



శంకరపట్నం: కేశవపట్నంలో ఆటోడ్రైవర్ల దినోత్సవం

ఆటో డ్రైవర్ల దినోత్సవం

మానకొండూర్: మండల కేంద్రంలోని పల్లెమీద మంగళవారం ఆటో డ్రైవర్స్ దినోత్సవం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు కేక్ కట్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో ఆటోడ్రైవర్ల దినోత్సవం నిర్వహించారు. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆటోడ్రైవర్లను జాగృతి యువజన విభాగం కన్వీనర్ రాసమల్ల శ్రీనివాస్, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రాల సంపత్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో భిక్షపతి, వెంకటస్వామి, మజీద్, శ్రీనివాస్, సదానందం, సమ్మయ్య, కిషోర్, రాజు, అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.